
కుంటాల : దసరా పూజల్లో పోలీసు సిబ్బంది


భైంసా : పూజలు చేస్తున్న భక్తులు

# అంబరాన్నంటిన దసరా వేడుకలు

భైంసా, అక్టోబర్ 24 : భైంసాలో మంగళవారం దసరా వేడుకలు అంబరాన్నంటాయి. ప్రజలు నూతన దుస్తులు ధరించి నర్సింహా స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం కిసాన్ గల్లీలో గల సాయిబాబా మందిరంలో రావణ ప్రతిమను దహనం నిర్వహించారు. ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ పాల్గొని రావణ ప్రతిమను దహనం చేశారు. అంతే కాకుండా నర్సింహకల్యాణ మండపంలో దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రసాద వితరణ చేశారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ చేశారు. రావణ దహన కార్యక్రమంలో పట్టణ సీఐ ఎల్ శ్రీను, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


భైంసా : రావణసూరుడి ప్రతిమ దహన కార్యక్రమానికి తరలివచ్చిన ప్రజలు

**భైంసా మండలంలో..**

భైంసాటౌన్, అక్టోబర్ 24 : దసరా పండుగ సందర్భంగా రూరల్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం పోలీసులు ఆయుధ పూజ నిర్వహించారు. పూజ అనంతరం పోలీసులు మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ శ్రీకాంత్, పోలీసులు పాల్గొన్నారు.

**కుభీర్‌లో..**

కుభీర్, అక్టోబర్ 24 : మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు దసరా పండుగను సోమ, మంగళవారం రోజు ఘనంగా జరుపుకున్నారు. నూతన వస్త్రాలను ధరించి జమ్మి చెట్ల వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు.

**కుంటాలలో..**

కుంటాల, అక్టోబర్, 24 : దసరా పండుగ సందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ హన్మండ్లు ఆయుధ పూజ నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో ఆయుధాలు, వాహనాలకు ప్రత్యేక పూజలు చేశారు.

**ముథోల్‌లో..**

ముథోల్, అక్టోబర్, 24 : మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా మంగళవారం దసరా పండగను ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఒకరికొకరు జమ్మి ఇచ్చుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.


భైంసా : రావణసూరుడి ప్రతిమ వద్ద పూజలు చేస్తున్న ఏఎస్పీ కాంతిలాల్


కుభీర్ : దసరా వేడుకల్లో..

# విఠల్‌రెడ్డిని గెలిపించుకుందాం


ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాసర, అక్టోబరు 24 : రానున్న ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా విఠల్‌రెడ్డిని గెలిపించుకుందామని బాసర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మణ్‌రావు పేర్కొన్నారు. మంగళవారం బాసరతో పాటు మండలంలోని కిర్గుల్(బీ) గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ముథోల్ నియోజకవర్గం అభివృద్ధిలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి కీలక పాత్ర ఉందని తెలిపారు. తెలంగాణ ప్రగతి పథంలో దూసుకెళ్తుందంటే కారణం కేసీఆర్ అని. మరోసారి ఎమ్మెల్యేగా విఠల్‌రెడ్డిని గెలిపించుకొని బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా సహకరించాలని ఓటర్లను కోరారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని గెలిపించుకుం దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

# ఘనంగా దుర్గామాతకు వీడ్కోలు

కుభీర్, అక్టోబర్ 24 : మండలకేంద్రంలో శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని ఆయా గల్లీలలో నెలకొల్పిన దుర్గాదేవి విగ్రహాల ను మంగళవారం స్థానిక వాగులో నిమజ్జనం చేశారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు, హారతు లిచ్చి అలంకరించిన వాహనాల్లో వీధుల గుండా ఊరేగించారు. స్థానిక సర్పంచ్ పానాజీ మీరా, విజయ్ కుమార్, నాయకులు పూజలు జరిపారు. యువకులు, మహిళలు నృత్యాలు చేస్తూ దుర్గా మాతకు వీడ్కోలు పలికారు.


నిమజ్జనానికి తరలుతున్న కుభీర్‌లోని జైశ్రీరాం గల్లీ దుర్గామాత

# ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యవర్గం


కల్లూర్ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యవర్గం

కుంటాల, అక్టోబర్ 24 : కల్లూర్ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎన్నికై రెండేళ్లు పూర్తయినందున నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వటోలి ముత్యం, ప్రధాన కార్యదర్శి సంధ్య, కోశాధికారి సాయన్న, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సలహా సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు పొందిన వారిని అభినందించారు. నూతనంగా పోలీస్ సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపి కైన అభ్యర్థులు సోని, నిశ్చిత, ప్రపుల్‌ను సన్మానించారు. నిరుద్యోగ యువతకు వారికి కావాల్సిన కెరీర్ గైడన్స్ ఇస్తామని తెలిపారు.

## ఉద్యోగార్థులకు సన్మానం

కుభీర్, అక్టోబర్ 24 : పల్సి గ్రామంలో ఆ గ్రామ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ప్రభుత్వ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన ప్రణీత్, షరీఫ్, ఆర్మీకి ఎంపికైన మణికంఠతో మెడికల్ సీట్లు సాధించిన అనిల్, రుచితను సత్కరించారు. సంఘం అధ్యక్షుడు దారపోల్ల మురళి, ఉపాధ్యక్షుడు బొమ్మెడి రవి, సభ్యులు ప్రేంకుమార్, యోగేశ్, సతలీస్, సాయికిరణ్, పాల్గొన్నారు.

# ఘనంగా ధమ్మచక్ర పరివర్తన్ దివస్

భైంసాటౌన్, అక్టోబర్ 24 : మండలంలో అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ధమ్మచక్ర పరివర్తన దివస్ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో పంచశీల్ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్, గౌతమ బుద్ధుడి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంజీవ్ పటేల్, రాంకుమార్, యశ్వంత్ పాల్గొన్నారు.

**ముథోల్‌లో..**

ముథోల్, అక్టోబర్ 24 : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మంగళ వారం ధమ్మచక్ర పరివర్తన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటాన్ని పలు కాలనీల గుండా శోభాయాత్ర నిర్వహించారు.

**కుభీర్‌లో..**

కుభీర్, అక్టోబర్ 24 : పార్డి(కే) గ్రామంతో పాటు ఆయా గ్రామాల్లో దళితులు ధమ్మచక్ర పరివర్తన్ దివస్‌ను నిర్వ హించారు. అంబేద్కర్ విగ్రహం, గౌతమ బుద్ధుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా పంచశీల్ జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ ఆకుల గంగాధర్, మాజీ ఎంపీటీసీ బందెల శంకర్, శాహానే శేఖర్, శాహానే గంగాధర్, ప్రకాశ్, ఉత్తం, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


భైంసాటౌన్ : వానల్‌పాడ్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న గ్రామస్తులు


ముథోల్ : ధమ్మచక్ర పరివర్తన దివస్‌లో భాగంగా నృత్యం చేస్తున్న యువకులు